సూర్యాపేటలో గణేశ్ నిమజ్జనంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

కోదాడ : వేలంలో గెలుపొందిన వీరారెడ్డి, వీరబాబుకు లడ్డూ అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

మేళ్లచెర్వులో గణేశ్ శోభాయాత్ర

మఠంపల్లి : మట్టపల్లి కృష్ణానదిలో క్రేన్ సాయంతో గణేశ్ నిమజ్జనం

నేరేడుచర్ల : సాగర్ కాల్వలో గణపయ్యను నిమజ్జనం చేస్తున్న భక్తులు

కోదాడ రూరల్ : గుడిబండలో గణేశ్ శోభాయాత్ర

నేరేడుచర్ల : రామాలయంలోని గణేశ్ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

అనంతగిరి : భానాపురంలో గణేశ్ శోభాయాత్రలో భక్తుల సందడి

నూతనకల్ : గణేశ్ శోభాయాత్రలో నృత్యం చేస్తున్న యువతులు

# శోభాయమానం.. గణేశ్ నిమజ్జనం

- భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర
- సూర్యాపేటలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రత్యేక పూజలు

బొడ్రాయిబజార్/సూర్యాపేట రూరల్, సెప్టెంబర్ 16 : జిల్లా కేంద్రంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర సోమవారం కనుల పండువగా జరిగింది. పూల దండలతో ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలను అధిష్ఠించిన గణనాథుడు యాత్ర ఆద్యంతం కనువిందు చేస్తూ గంగమ్మ ఒడికి చేరాడు. జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిలోని పోస్టీఫీసు వద్ద వేదాంత భజన మందిరం మట్టి గణపతి విగ్రహానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భానుపురి గణేశ్ ఉత్సవ కమిటీ రంగరాజు రుక్మారావు, చలమల్ల నర్సింహ, దేవాలయ కమిటీ అధ్యక్షుడు రాచర్ల వెంకటేశ్వర్ రావు, నకిరేకంటి నాగరాజు, సోమా అశోక్, అర్చకులు దరూరి సింగరాచార్యులు, రాఘవాచార్యులు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, ఉప్పల ఆనంద్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విగ్రహానికి మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ నిమజ్జనం చేశారు.

**అధికారుల సేవలు :** నిమజ్జనం సందర్భంగా సద్దుల చెరువు వద్ద అధికారులు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశారు. పోలీసు శాఖ వాహనాలు వరుసగా పంపుతూ ట్రాఫిక్‌ను అదుపులో ఉంచారు.

**స్కూటీ గెలుచుకున్న భక్తులు :** పలు గణేశ్ విగ్రహాల వద్ద లక్కీ డ్రా ద్వారా పలువురు లడ్డూ, స్కూటీలను బహుమతిగా పొందారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 45వ వార్డు విద్యానగర్‌లో సామ నవీన్‌రెడ్డి విజయ స్కూటీ, 21వ వార్డు పీఎస్ఆర్ సెంటర్‌లో కుంటు రవితేజ అనురాధ స్కూటీని గెలుచుకున్నారు.

అలాగే 28వ వార్డులో బైరు సాయి విగ్రహదాతగా వ్యవహరించి లడ్డూను కైవసం చేసుకోగా, 21వ వార్డులో 24వేలకు బీఎం.కొండయ్య లడ్డూ దక్కించుకున్నారు. ఆయా వార్డుల కౌన్సిలర్లు గండూరి పావని కృపాకర్, చల్లా లక్ష్మీకాంత్, పొలగాని బాలు గౌడ్ పాల్గొన్నారు.

### గణపతి ఆశీస్సులు అందరిపై ఉండాలి : మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్

కోదాడటౌన్ : వినాయకుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. న్యూ షిరడీ సాయి లారీ సప్లయ్ ఆఫీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ విగ్రహ నిమజ్జనానికి సోమవారంఆయన ప్రత్యేక అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా అసోసియేషన్ యాజమానులు పిన్నపురెడ్డి వీరారెడ్డి, కంబాల వీరబాబు స్వామివారి లడ్డూను రూ. 1,15,116లకు వేలంలో దక్కించుకున్నారు. కార్యక్రమంలో గట్ల కోటేశ్వర్‌రావు, ఉపాధ్యక్షుడు ఆగిర్ మధు, సెక్రటరీ కొత్త రాజారావు, తెల్లూరి శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి సతీశ్ పాల్గొన్నారు.

### కృష్ణానదిలో గణేష్ నిమజ్జనం

మఠంపల్లి : మట్టపల్లి కృష్ణానదిలో గణేశ్ నిమజ్జనం వైభవంగా సాగింది. కృష్ణానదికి సూర్యపేట, నల్లగొండ జిల్లాలతో పాటు ఆంధ్రా నుంచి విగ్రహాలు నిమజ్జనాలకు వచ్చాయి.

నేరేడుచర్ల : పట్టణంలోని పలు వార్డులో సోమవారం గణేశ్ శోభాయాత్ర సోమవారం ఘనంగా సాగింది. రామాలయంలోని గణేశ్ మండపంలో నవ రాత్రులు పూజలందుకున్న లడ్డూను రూ.40,516కు మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డి వేలంలో దక్కించుకున్నారు.

### భక్తిభావాన్ని అలవర్చుకోవాలి : సతీశ్‌కుమార్

గరిడేపల్లి : ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలని గ్రేటర్ వాసవీక్లబ్ అధ్యక్షుడు గెల్లి సతీశ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో ఊర బావి వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఆయన ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కుందూరు రాంరెడ్డి, మిల్లు రామచంద్రారావు, కొప్పుల శ్రీనివాస్‌రెడ్డి, కుసుమ సర్వారెడ్డి, వెంకటమ్మ, పద్మ తదితరులున్నారు.

చింతలపాలెం : మండల వ్యాప్తంగా కృష్ణానది ఘాట్ వద్ద గణేశ్ నిమజ్జనాలు ఘనంగా జరిగాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

### సాంప్రదాయ పద్ధతిలో

కోదాడ రూరల్ : పట్టణంలో గణేశ్ శోభయాత్రలో ఎక్కడా కూడా డిజే సౌండ్ సిష్టం కనిపించలేదు. సాంప్రదాయ పద్ధతిలో బ్యాండ్ మేళంతో శోభాయాత్రను నిర్వహించారు. నిమజ్జనానికి ముందు పోలీసులు చేసిన అవగాహన సమీక్ష సమావేశాలు ఫలించాయని పట్టణ వాసులు అంటున్నారు.

### అన్నదానం

కోదాడ మండల పరిధి మంగలి తండాలో గణేశ్ శోభాయాత్ర సందర్భంగా శివయ్య యూత్ అధ్వర్యంలో సోమవారం అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొత్త రఘుపతి, పూర్ణ, వీరప్రసాద్, ధరావత్ నాగేశ్వర్‌రావు, బాబ్జీ నాయక్, బద్య, శ్రీను, రాజు, వెంకటేశ్వర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సూర్యాపేటలో : నిమజ్జనానికి ట్రాక్టర్‌పై తరలుతున్న గణపతులు

సూర్యాపేటలో..

మఠంపల్లి : మట్టపల్లి కృష్ణానదిలో నిమజ్జనాన్ని పరిశీలిస్తున్న ఏఎస్పీ నాగేశ్వర్‌రావు తదితరులు

సూర్యాపేటలో సద్దుల చెరువులో గణేశ్ నిమజ్జనం

పాలకవీడు మండలం మూసీ ఒడ్డు సింగారంలో గణేశ్ విగ్రహం వద్ద అన్నదానం

గరిడేపల్లి : పూజలు చేస్తున్న గ్రేటర్ వాసవీక్లబ్ అధ్యక్షుడు సతీశ్ కుమార్

కోదాడ రూరల్ : మంగలితండాలో అన్నదానం

తుంగతుర్తి : గణేశ్ శోభాయాత్రలో భక్తుల కోలాటం

పనులు పరిశీలిస్తున్న విద్యుత్ డీఈ వెంకట కృష్ణయ్య

## విద్యుత్ పునరుద్ధరణ పనులు వేగవంతం చేశాం

- డీఈ వెంకట కృష్ణయ్య

అనంతగిరి, సెప్టెంబర్ 16 : ఇటీవల వరదకు విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు పెద్ద ఎత్తున నష్టపోయామని, మరమ్మతు పనులను అతి త్వరలో పూర్తి చేస్తామని విద్యుత్ డీఈ వెంకట కృష్ణయ్య అన్నారు. కృష్ణాపురం, మొగలాయికోట గ్రామాల్లో సోమవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మండలంలో వరద ప్రభావంతో 175 ట్రాన్స్‌ఫార్మర్లు, 334 స్తంభాలకు సంబంధించిన 11కేవీ తీగలు, 721 ఎల్టీఈ స్తంభాలు ధ్వంసం అయ్యాయన్నారు. ఆయన వెంట ఏడీఈ వినోద్‌కుమార్, ఏఈ కీర్తి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పుల్లారెడ్డి, కొండయ్య, వెంకట్‌రెడ్డి

## మాజీ జడ్పీటీసీ కృష్ణకుమారికి నివాళి

కోదాడ రూరల్, సెప్టెంబర్ 16 : మాజీ జడ్పీటీసీ మందలపు కృష్టకుమారి మృతికి సోమవారం పలు పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు. వారిలో మాజీ ఎమ్మెలే వేనేపల్లి చందర్‌రావు, మాజీ ఎడమ కాల్వ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక, మాజీ వైస్ చైర్మన్ వెంకట్ నారాయణగౌడ్, డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, ఎర్నేని వెంకట రత్నంబాబు, పందిరి నాగిరెడ్డి, వంగవీటి రామారావు, పారా సీతయ్య, మహబూబ్‌జాని, అల్తాఫ్ హుసేన్, తుమాటి వరప్రసాద్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట యోధులకు ఘన నివాళి

మఠంపల్లి, సెప్టెంబర్ 16 : తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర ఎనలేనిదని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు భూక్య పాండునాయక్, మండల కార్యదర్శి మాలోతు బాలూనాయక్ అన్నారు. మండల పరిధిలోని చౌటపల్లి మెయిన్‌రోడ్డులో సోమవారం తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుడు ఇరిగెల లింగారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, మండల కమిటీ సభ్యుడు ఇరిగెల వెంకట్‌రెడ్డి, కే.వెంకట్‌రెడ్డి, చల్ల లింగయ్య, సీ.వెంకట్‌రెడ్డి, రాము తదితరులున్నారు.

## పంటలకు సాగు నీరు ఇవ్వాలి : సీపీఎం

హుజూర్‌నగర్‌రూరల్, సెప్టెంబర్ 16 : ఎండుతున్న పంటలకు సాగునీరివ్వాలని సీపీఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. మండలంలోని అమరవరంలో ఎండిన పంటలను సోమవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు నరసింహాచారి, శ్రీనివాస్, అనిమిరెడ్డి, సైదిరెడ్డి, ఖాసీం, కృష్టమూర్తి, పాల్గొన్నారు.

## పోచమ్మకు బోనం

- హుజూర్ నగర్‌లో ఘనంగా ముత్యాలమ్మ జాతర

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 16 : పట్టణంలో ముత్యాలమ్మ జాతర సోమవారం రెండో రోజు కనుల పండువగా సాగింది. మహిళలు బోనమెత్తి పోచమ్మ తల్లికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. రైతులు ఏర్పాటు చేసిన ప్రభలు అలరించాయి. జనంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి.

బోనమెత్తిన మహిళ

ముత్యాలమ్మ జాతరలో ట్రాక్టర్ ప్రభల ఊరేగింపు

## ఆర్థికసాయం

మేళ్లచెర్వు, సెప్టెంబర్ 16 : మండల పరిధిలోని హేమ్లాతండాకు చెందిన టీవీ మెకానిక్ ధరావత్ దేవా ఇటీవల ప్రమాదవశాత్తు జారిపడి తలకు గాయాలై చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న అతడి పదోతరగతి మిత్రులు సోమవారం దేవాను పరామర్శించి రూ.14,500 ఆర్థికసాయం అందించారు. బుస్సా నరసింహారావు, శంకర్, దామెర్ల శ్రీను, కృష్ణ, పెండ్లి నరేశ్, కొండలు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కల్యాణ మండప నిర్మాణానికి రూ.5 లక్షలు వితరణ

పాలకవీడు, సెప్టెంబర్ 16 : మండలంలోని గుడుగుంట్లపాలెం గ్రామంలో శివాలయ ఆవరణలో కల్యాణ మండప నిర్మాణానికి గ్రామానికి చెందిన గుండ్ర వెంకట్‌రెడ్డి – కామేశ్వరమ్మ దంపతులు రూ.5 లక్షలు విరాళంగా అందచేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు. కార్యక్రమంలో కిష్టపాటి అంజిరెడ్డి, బూచిపల్లి వెంకట్‌రెడ్డి, సీతారాంరెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

మేళ్లచెర్వు, సెప్టెంబర్ 16 : మొక్కల సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని మైహోం ప్లాంట్ హెడ్ శ్రీనివాస్‌రావు అన్నారు. స్వచ్ఛత సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం పరిశ్రమగనుల్లో ఆయన మొక్కలు నాటి మాట్లాడారు. కార్యక్రమంలో మైన్స్ జీఎం శ్రీనివాస్‌రావు, అప్పలరాజు, సూర్యనారాయణరాజు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

### యోగానంద ఆలయంలో సినీ దర్శకుడు పూజలు

అర్వపల్లి సెప్టెంబర్ 16 : మండలంలోని యోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, వినాయక విగ్రహాల వద్ద రేఖ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, సినీ దర్శకుడు ఆగస్త్య దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఇరువురిని అర్చకులు సన్మానించారు.

## ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలి : బీఆర్ఎస్

నేరేడుచర్ల, సెప్టెంబర్ 16 : ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నర్సింహారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు ముందస్తుగా వైద్య పరీక్షలు నిర్వహించి, మౌలిక వసతులు కల్పించాలని, బద్రత కోసం సీసీ కెమేరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని కోరారు.

## రజక సంఘం నూతన కమిటీ

గరిడేపల్లి, సెప్టెంబర్ 16 : మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో రజక సంఘం గ్రామ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాలెల్లి అంజయ్య, గ్రామ కులపెద్ద సాకలిగా గూడెపు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా గూడెపు నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా పాలెల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా కొమరాజు నాగయ్య, సహాయ కార్యదర్శిగా దూత వెంకట సైదులును ఎన్నుకున్నారు.

## కలెక్టరేట్ ఎదుట బీసీల ధర్నా : ధనుంజయనాయుడు

గరిడేపల్లి, సెప్టెంబర్ 16 : ఈనెల 20వ తేదీన కలెక్టరేట్ ఎదుట బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరుగనున్న ధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కమిటీ కన్వీనర్ దూళిపాళ ధనుంజయనాయుడు కోరారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

## చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలి : సోమయ్యగౌడ్

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 16 : కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాలతో కార్మికుల జీవితాలపై ఆర్థిక భారం పడుతుందని సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్క సోమయ్య గౌడ్, బీఆర్ఎస్‌కేవీ నియోజకవర్గ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్ అన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సోమవారం ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీకి ప్రభుత్వం కట్టబెట్టడాన్ని నిరసిస్తూ ఈనెల 23న జరిగే చలో హైదరబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వినాయకరావు, వేణు, రాంబాబు, లింగయ్య, జనార్దన్, వంశి పాల్గొన్నారు.

## పంచలోహ కిరిటాలు బహూకరణ

అర్వపల్లి, సెప్టెంబర్ 16 : మండల పరిధి కోడూరు గ్రామంలోని సీతారామచంద్ర స్వామికి అదే గ్రామానికి చెందిన దాత చెంచెల సోమనాథం – నాగలక్ష్మి దంపతులు రూ.45వేల విలువ గల పంచలోహ కిరిటాలను సోమవారం బహూకరించారు. కార్యక్రమంలో రుక్మయ్య, లక్షమ్మ, సోమయ్య, ఉప్పలయ్య, రాములు ఉన్నారు.

## వార్డును విభజించాలి

అర్వపల్లి, సెప్టెంబర్ 16 : జాజిరెడ్డిగూడెం పంచాయతీ పరిధి మొదటి వార్డులోని సుమారు 80 మంది ఓటర్లను తొలగించాలని సీపీఎం గ్రామ శాఖ, ఫస్ట్ వార్డు ఓటర్లు సోమవారం పంచాయతీ కార్యదర్శి నెహ్రూకు వినతి పత్రం అందజేశారు. అధికారులు పరిశీలించి న్యాయ బద్ధంగా వార్డుల విభజన చేయాలని వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో వీరయ్య, విజయ్, వినయ్, రవి, శేఖర్ ఉన్నారు.

## 'అవుట్ సోర్సింగ్ సిబ్బందిని ఉద్యోగులుగా గుర్తించాలి'

కోదాడ రూరల్, సెప్టెంబర్ 16 : రాష్ట్రంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. ఆర్టీసీ బస్టాండ్‌లో నిర్వహించిన కాంట్రాక్ట్ వర్కర్స్ సర్వేలో సోమవారం ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి ముత్యాలు, సైదమ్మ, కందుకూరి సుగుణమ్మ, మరియమ్మ, చైతన్య, నాగమ్మ, సరోజమ్మ పాల్గొన్నారు.

## క్రైస్తవులు ఐకమత్యంగా ఉండాలి : గోవర్ధన్

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 16 : క్రైస్తవులు ఐకమత్యంగా ఉండి సంక్షేమాభివృద్ధిని సాధించుకోవాలని జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు మీసాల గోవర్ధన్ అన్నారు. ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు జలగం డేవిడ్‌రాజు అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన పాస్టర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం నియోజకవర్గ కోశాధికారిగా పేరాల రాజరత్నంను ఏకగ్రీవంగా ఎన్నుకొని సన్మానించారు. కార్యక్రమంలో సైమర్, లాజర్, సామెల్ కిరణ్, ఏసురత్నం, పీటర్‌బాబు, ధరావత్ సాల్మన్, లింగనాయక్, జి.సోలోమెన్‌రాజు, ఇమ్మాన్యుయేల్ పాల్గొన్నారు.

## సాయుధ పోరాట యోధుల వారసత్వాన్ని కొనసాగించాలి : గోపి

మద్దిరాల, సెప్టెంబర్ 16 : తెలంగాణ సాయుధ పోరాట వీరుల వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోట గోపి అన్నారు. మండలంలోని గోరెంట్ల గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సోమవారం అమరుల చిత్రపటాలకు నివాళులర్పించి మాట్లాడారు.

## హామీల అమల్లో కాంగ్రెస్ విఫలం : బీజేపీ

నూతనకల్, సెప్టెంబర్ 16 : షరతులతో కూడిన పథకాలు పెట్టి అర్హులకు కాంగ్రెస్ సర్కార్ అన్యాయం చేస్తుందని బీజేపీ జిల్లా నాయకుడు కాప రవికుమార్ విమర్శించారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులకు అరకొర రుణ మాఫీ చేసి కాంగ్రెస్ సంబురాలు చేసుకోవడం సిగ్గు చేటన్నారు. సీఎం రేవంత్ ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేశారని విమర్శించారు. ప్రభుత్వ దవాఖానలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని, జీపీలకు నిధులు లేక పారిశుధ్యం పడకేసిందన్నారు.